# రామాయణం
# మానవతా వికాసం



డా॥ తుమ్మలపల్లి వాణీకుమారి

# రామాయణం - మానవతా వికాసం

డా॥ తుమ్మలపల్లి వాణీకుమారి

Ramayanam- Manavathavikasam
by Dr. T.Vanikumari, M.A.Skt, M.A.Tel, Ph.D

రామాయణం - మానవతా వికాసం

**డా॥తుమ్మలపల్లి వాణీకుమారి**

ప్రథమ ముద్రణ : **డిసెంబర్ 2006**

ప్రతులు : **1000**

ద్వితీయముద్రణ (పరివర్ధితం) : **జనవరి 2009**

ప్రతులు : **500**

సర్వహక్కులు రచయిత్రివి

**అక్షరాల కూర్పు,**

**మైత్రేయ ఆర్ట్స్ & ప్రింటర్స్**

2-2-1074/ఎ, షెర్టాన్ రెస్టారెంట్ ఎదురు,

అంబర్‌పేట, హైదరాబాద్ - 13.

సెల్ : 9908084797

**ముద్రణ**

**కర్షక్ ఆర్ట్‌ప్రింటర్స్**

40- ఎపిహెచ్‌బి,

విద్యానగర్, హైదరాబాద్

ఫోన్ : 27618261, 27653348

**ప్రతులకు :**

**డా॥ టి.వాణీకుమారి**

003, సొనాటా అపార్ట్‌మెంట్స్,

విద్యానగర్ హైదరాబాద్ - 44

ఫోన్ : 040-27670426

సెల్ : 9849362876

**వెల : 80/-**



అజ్ఞానినా మయా దోషా నశేషాన్ విహితాన్ హరే।
క్షమస్వ త్వం క్షమస్వ త్వం శేషశైల శిఖామణే॥

# అంకితం



కీ॥శే॥ శ్రీ తుమ్మలపల్లి పూర్ణచంద్రరావు శ్రీమతి తుమ్మలపల్లి భాస్కరమ్మ

జననీ జనకులు పూజ్యులు
తనువొసగియు బుద్ధినేర్పి ధన్యునుజేయన్
ఇనకులమణి చారిత్రము
అనయము మేల్బంతి యగుట నంకితమిత్తున్

# ఇదీ వరుస...

1. రామాయణ సందేశం - విహంగ వీక్షణం 1-34

2. వ్యక్తి నిర్మాణం - రామాయణం 35-59

3. కుటుంబ దిశాదర్శనం - రామాయణం 60-79

4. సమాజ వ్యవస్థ పటిష్ఠత - రామాయణం 80-95

5. వృత్తిధర్మపాలన - రామాయణం 96-110

6. విశ్వజనీన దిశాదర్శనం - రామాయణం 111-121

7. మానవతా వికాసం - ఉపసంహృతీసారం 122-123

# రామాయణ సందేశం - విహంగ వీక్షణం

*"వేద వేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే*
*వేదః ప్రాచేతసా దాసీ త్సా క్షా ద్రామాయణాత్మనా"*

– వేదవేద్యుడైన పరమపురుషుడు దశరథుని కుమారుడైన రాముడుగా అవతరించగా వేదం ప్రాచేతసుని ద్వారా సాక్షాత్తు రామాయణ రూపంగా అవతరించింది.

– ఇది వేద ప్రామాణ్యాన్ని, భగవంతుని అస్తిత్వాన్ని అంగీకరించేవాళ్ళు రామాయణాన్ని పూజ్యభావంతో చూసే విధానం. ఇక కొందరికి వేదమూ అక్కరలేదు; భగవంతుడూ అక్కరలేదు. ఆ కావ్యసౌందర్యాన్ని మాత్రం ప్రశంసిస్తారు. సంతోషమే – ఆదికావ్యమైన రామాయణంలోని కావ్యశిల్పం మనోహరమైనది. భావుకుడైన వాల్మీకే కావ్యపథానికి మార్గదర్శనం చేశాడు. అందుకే ఆయన ఆదికవి. కాని కావ్య సౌందర్యంతోపాటు కావ్య ప్రయోజనాన్ని కూడా గుర్తిస్తే జాతికి హితం కదా?

అసలు భగవద్భక్తి అనేది ఆయా వ్యక్తుల సంస్కారాల్ని బట్టి, మానసిక స్థాయిని బట్టి ఉంటుంది. మానవాతీతమైన ఒక అద్భుతశక్తి ఉందనీ, ఆ శక్తే ఈ సకల ప్రపంచాన్నీ నడిపిస్తోందని భావించి, భారాన్నంతా ఆ శక్తిపైనే మోపేవాళ్ళు ఏ విధంగా ఉంటారో, వారి జీవనవిధానం ఏ విధంగా ఉంటుందో మనం అప్పుడప్పుడు చూస్తూ ఉంటాం. భగవద్భక్తి అంటే మతమౌఢ్యం కాదు,

గ్రుడ్డి అనుకరణలు కావు, ఛాందసం అసలే కాదు. అదొక అలౌకికమైన, దివ్యమైన అనుభూతి. ఈ విషయాన్ని ప్రక్కనపెడితే రామాయణాన్ని విమర్శించే వాళ్ళు ఆ కావ్యశిల్పంతోపాటు కావ్య ప్రయోజనాన్ని ఎందుకు దర్శించరో అర్థంకాదు. కాలప్రవాహంలో జరిగే అనేక మార్పులతోపాటు బృహద్గ్రంథాలలో ప్రక్షిప్తాలుండటం కూడా సహజం. ఆ విషయాన్ని వదలి ఆదికవి ఈ కావ్యాన్ని ఏ ప్రయోజనంతో వ్రాసాడో ఒక్కసారి పరిశీలిద్దాం.

**రామాయణాన్ని,రామాయణ పారాయణాన్ని తీవ్రంగా విమర్శించేవాళ్ళు -**

"పారాయణం అనగానే జిజ్ఞాస స్థానాన్ని భక్తి ఆక్రమిస్తుంది; వివేకాన్ని ఒక ప్రక్కకు నెట్టి విశ్వాసం తిష్ఠవేస్తుంది. ఈ పరిస్థితిలో రామాయణ పారాయణం రాముని అర్థం చేసుకొనడం కోసం కాదు. ఆయనను ఆరాధించడం కోసం; ఆయన వ్యక్తిత్వానికి విలువ కట్టడం కోసం కాదు. ఆయనద్వారా మోక్షాన్ని సాధించడంకోసం" అంటారు. ***(జాబాలి పీఠిక, 3పు.)***

కాని భారతీయుల జీవితాల్లోనే ఒక భాగమైన రామాయణం ప్రజల్ని భక్తిభావంతో వినమ్రులను చేసింది. దానికి కారణం రాముని వ్యక్తిత్వమే కదా! ఒక వ్యక్తి ప్రవర్తన జాతికి మార్గదర్శకమైనప్పుడు, అతని వ్యక్తిత్వం మన మనసులపై, జీవితాలపై ప్రగాఢముద్ర వేసినప్పుడు గౌరవానికి పైస్థాయి అయిన పూజ్యభావం కలగటం సహజం. అందులో ఆశ్చర్యమేముంది? రాముడు మానవుడనే విషయాన్ని భారతీయులేనాడూ విస్మరించలేదు. ఆ మానవత్వమే ఆయన్ని మనకు సన్నిహితులను చేసింది. ఒక మానవుడుగా ఆయన జీవితంలో ఎదుర్కొన్న ఒడుదుడుకులు మన నిత్యజీవితంలో ఎదురైనప్పుడు మార్గదర్శనం కోసం మనం రామాయణంవైపే చూస్తున్నాం.

వాల్మీకి రాముడిని దైవంగా చిత్రించి ఉంటే రామాయణం మనకింత సన్నిహితమయ్యేదే కాదు. కష్టకాలంలో 'అంతటివాడే ఇన్ని కష్టాలనుభవించాడు

కదా! మనమెంతటివారం?' అనే భావన మనకు ఊరట కలిగిస్తుంది. స్వసుఖాన్ని త్యాగంచేసి, జీవితమంతా కష్టాలనుభవించి, ఎట్టి పరిస్థితుల్లోనూ ధర్మాన్ని వీడని రాముడు భారతీయులకు ఆదర్శవ్యక్తి అయ్యాడు. ఆ గౌరవభావమే ఆయనకి ప్రజల హృదయాల్లోనే కాక ఊరూరా ఆలయాల్ని నిర్మింపజేసింది.

రామాయణంలోని కొన్ని అద్భుత విషయాలను విద్యాధికులే విశ్వసిస్తున్నారని, ప్రచారం చేస్తున్నారని, ఆ విధంగా ఉంటే ఎప్పటికీ విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో దేశం అభివృద్ధి చెందదని కువిమర్శకుల అభిప్రాయం. కాని విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని సాధించినా మానవుడీనాడు నైతికంగా, మానసికంగా ఏ స్థితిలో ఉన్నాడు? మానవీయమైన విలువలను ఎంతవరకు నిలుపుకుంటున్నాడు?

విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని సాధించటం అవసరమే. కాని ముందు మానవుడు మానవుడుగా జీవించాలి కదా? శాస్త్రవిజ్ఞానం మేధావుల మెదడుకు పదునుపెడితే మానవీయ, నైతికవిలువలను బోధించే రామాయణాది గ్రంథాలు మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి. కష్టాలు కలిగినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలో చెపుతాయి. శాస్త్ర విజ్ఞానాన్ని సాధించవచ్చు. కాని అంతకంటే ముందు మనిషి తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలి. తాను మానవుడననే విషయాన్ని మరచిపోకూడదు. వీలైతే అంతకంటే పైస్థాయిని చేరుకోవటానికి ప్రయత్నించాలి కాని అంతకంటే క్రింది స్థాయికి దిగజారకూడదు కదా!

ఇక రామాయణంలోని అద్భుత విషయాలు. అందులో కొన్ని ప్రక్షిప్తాలుండవచ్చు. కావ్యంద్వారా కవి ఏం చెప్పదలుచుకున్నాడనే విషయాన్నే మనం ప్రధానంగా చూడాలి కాని అందులో ఉన్న చిన్న చిన్న విషయాలను కాదు. ఉదాహరణకు రాముడు వనవాస సమయంలో మాంసభక్షణం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1712**

* * *